విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 9 : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందించే అల్పాహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోషకాలు లేని అల్పాహారం అదిస్తున్నారా అని ప్రిన్సిపాల్‌పై, హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఉదయం విద్యార్థులకు అందించే అల్పాహారం లిస్ట్, మంగళవారం అందించిన అల్పాహారంలో అందించిన వస్తువుల లిస్ట్‌ను వెంటనే నాకు అందించాలన్నారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. హాస్టల్‌లో మరుగుదొడ్లు శుభ్రంగా లేవని, దోమలు అధికమై విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే శుభ్రపరిచి ప్రతిరోజు శానిటైజ్ చేయాలన్నారు. పాఠశాల సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

మండలంలోని అవంతీపురం మార్కెట్ యార్డులో మార్కెట్ సెక్రటరీ, సిబ్బందితో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ బాధ్యతగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఆర్థిక సాయం

శాలిగౌరారం: అంబారిపేటలో యాకూబ్‌కు నగదును అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

శాలిగౌరారం, జూలై 9 :మండలంలోని వల్లాల, అంబారిపేట గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బింగి వీరయ్య, మొలుగూరి యాకూబ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు తెలియడంతో రూ.20వేలు పంపించారు. ఆ డబ్బులను బాధితులు వీరయ్యకు రూ.10 వేలు, యాకూబ్‌కు రూ.10వేల చొప్పున బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ సోమవారం ఆయా గ్రామాలకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో కట్టా వెంకట్‌రెడ్డి, దుబ్బ వెంకన్న, మామిడి రమేశ్, పనికెర కమలాకర్, రాచకొండ గణేశ్, తీగల వెంకన్న, మాగి రవి, నారగోని వీరయ్య, సామ యాదగిరిరెడ్డి, చెలకాని యాదయ్య పాల్గొన్నారు.

కంఠమహేశ్వర ఆలయంలో చోరీ

ఆలయంలో ఉత్సవ విగ్రహాలు

నల్లగొండ సిటీ, జూలై 9 : కనగల్ మండలం జీ యెడవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కంఠమహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియన వ్యక్తులు చోరీ పాల్పడ్డారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆలయ గర్భగుడి తాళం పగుల గొట్టి గుడిలో ఉన్న అమ్మవారి పుస్తెలతాడు, గంటను ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం గ్రామస్తులు చోరీ విషయం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కనగల్ ఎస్ఐ రామకృష్ణ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కూరగాయల పెంపకంపై రైతులు శ్రద్ధ వహించాలి

నెట్ కింద కూరగాయల పెంపకంపై శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్తలు

త్రిపురారం, జూలై 9: కూరగాయల పెంపకంపై రైతులు శ్రద్ధ వహించాలని మండలంలోని కంపాసాగర్ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు సూచించారు. మంగళవారం కేవీకేలో నెట్ షెడ్‌ల కింద కూరగాయల పెంపకంపై నైపుణ్య శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూరగాయల సాగు లాభదాయకమైందని, తక్కువ విస్తీర్ణంలో కూరగాయలు పండించుకుంటే ఎక్కువ లాభాలు గడించవచ్చని, సూర్యరశ్మి నేరుగా తగలకుండా నెట్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు మొక్కలు ఏపుగా పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. శిక్షణలో తిరుమలగిరి(సాగర్) మండలంలోని నెల్లికల్, జాల్‌తండా, ఎర్రచెరువు తండా గ్రామాల రైతులు పాల్గొన్నారు. రైతు అభివృద్ధే లక్ష్యంగా కృషి విజ్ఞాన కేంద్రం పని చేస్తుందని శ్రీనివాస్‌రావు అన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, పల్లవి, రాములమ్మ, గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త నరేశ్, రైతులు పాల్గొన్నారు.

లోక్యాతండాలో సీత్లా పండుగ

బోనాలు తీసుకొచ్చిన మహిళలు

త్రిపురారం, జూలై 9 : మండలంలోని లోక్యాతండాలో మంగళవారం గిరిజనులు సీత్లా పండుగను నిర్వహించారు. గ్రామంలో ఏడు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోగ్ సమర్పించారు. ఉదయం నుంచే మహిళలు నృత్యాలతో గ్రామ దేవతల వద్ద బోనాలు సమర్పించారు. వర్షాలు బాగా పడి పంటలు పండి అందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలకు పూజలు చేయడం ఆచారంగా భావిస్తారని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ప్రముఖ హోటల్‌లో చిట్యాల మరియు చౌటుప్పల్ నందు పని చేయుటకు వెలకమ్ గర్ల్స్, సర్వీస్ గర్ల్స్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. సంప్ర: 7675910480.
NT-325870

PLOT FOR SALE
★నల్లగొండలో కలెక్టరేట్ దగ్గర డైట్ కాలేజ్ ఎదురుగా 282 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 9912738000, 7780727743.
NT-323532

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
సూట్ల వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మిర్యాలపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | చౌటుప్పల్: 9182777638

పోలీస్‌స్టేషన్లకు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ మహిళా పోలీస్‌స్టేషన్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ శరత్ చంద్రా పవర్

నల్లగొండ సిటీ, జూలై 9 : పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు పోలీసులు భరోసా కల్పించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. నల్లగొండ పట్టణంలోని మహిళ పోలీస్ స్టేషన్, షీటీమ్ భరోసా కేంద్రాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం షీ టీమ్ పనితీరు, పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించే న్యాయ సలహాలు, సైకాలాజికల్ కౌన్సెలింగ్‌తో పాటు వైద్య పరంగా తీసుకుంటున్న భద్రతా చర్యలు మహిళల వేధింపు కేసులపై నమోదవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్య మిస్తుందని అన్నారు. మహిళలకు పోలీస్ శాఖ రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. షీ టీమ్‌లు బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాల్లో తిరుగు మహిళలకు భరోసా కల్పించాలని అన్నారు. మహిళలు నేరుగా పోలీస్‌స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించి డయల్ 100 ద్వారా పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ స్కానింగ్, వాట్సప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ల సీఐ కరుణాకర్,ఎస్ఐలు తదితరులు ఉన్నారు.

బీఈడీ కళాశాలల తనిఖీలు

చర్లపల్లిలోని డీవీఎం శిక్షణ కళాశాల తనిఖీలు చేస్తున్న ప్రొఫెసర్లు, ఎంజీయూ అధికారులు

రామగిరి, జూలై 9: నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఈడీ కళాశాలలలో 2024–25 విద్యా సంవత్సరానికి అనుమతుల కోసం ఎంజీయూ ఆధ్వర్యం లో మంగళవారం తనిఖీలు చేశారు. నల్లగొండ, మిర్యాలగూడ, నకిరేకల్, కట్టంగూర్, ఎల్లారెడ్డిగూడెం, చిట్యాల, చౌటుప్పల్, భువనగిరిలోని కళాశాలలో ఓయూ విద్యావిభాగం సీనియర్ ప్రొఫెసర్ బృందంతో కలిసి ఎంజీయూ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీలో కళాశాలలో మౌలిక వసతులు, అధ్యాపకుల , ల్యాబ్స్, లైబ్రరీ బుక్స్ ఇతర అంశాలను పరిశీలన చేసి సంతృప్తి చెందారు. అయితే కొన్ని కళాశాలలలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. పూర్తి స్థాయిలో ప్రమాణాలు పాటించాలని లేని పక్షంలో మూతవేయాల్సి ఉంటుందని హెచ్చరించినట్లు తెలిసింది. ఈ తనిఖీల్లో ఓయూ విద్యావిభాగం బృందం ప్రొఫెసర్లు, ఎంజీయూ అధికారులున్నారు.

రైతులు కేసీఆరే సీఎం కావాలని కోరుకుంటున్నారు

● రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ

విలేకరులతో మాట్లాడుతున్న రైతు బంధు సమితి మాజీ మండల కన్వీనర్ రామకృష్ణ

మర్రిగూడ, జూలై 9 : ప్రతి రైతు మళ్లీ కేసీఆరే సీఎం కావాలని కోరుకుంటున్నాడని రైతు బంధు సమితి మాజీ మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ రైతుబంధు సకాలంలో అందిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసానన్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. 6 నెలలల్లో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని కరెంటు లేక వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలనే రైతుల దయనీయమైన స్థితికి ప్రధాన కారణమన్నారు. రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బేషజాలకు పోకుండా రైతులకు ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర రైతాంగం అయోమయం పరిస్థితిలో ఉన్నదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామిడి వెంకట రమణారెడ్డి, నాయకులు రాకొండ మధుసూదన్‌రెడ్డి, కోన్‌రెడ్డి యాదయ్య పాల్గొన్నారు.

పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి కృషి : తాసీల్దార్

మాట్లాడుతున్న తాసీల్దార్ శ్రీనివాస్

చందంపేట, జూలై 9 : మండలంలోని పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తాసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఇప్పటి వరకు 496 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామని అన్నారు. ధరణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు.

సాయిదత్త ఆశ్రమంలో గురుపౌర్ణమి దీక్షలు ప్రారంభం

రైల్వేకాలనీ సాయిదత్త ఆశ్రమంలో గురుపౌర్ణమి దీక్షలు తీసుకున్న భక్తులు

మిర్యాలగూడటౌన్,జూలై 9 : పట్టణంలోని రైల్వేకాలనీ సాయిదత్త ఆశ్రమంలో గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా స్వామిదీక్షలు సోమవారం ప్రారంభమైనట్లు ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ తెలిపారు. సుమారు 50 మంది భక్తులు దీక్షలు స్వీకరించినట్లు చెప్పారు.11 రోజులపాటు పట్టణంలోని ఆయాప్రాంతాల్లో షిర్డీ సాయి పల్లకి ఉత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శులు నరేందర్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, మట్టయ్య, సోమన్న, జగన్నాథరావు, జానకీరాముడు, రవి, నాగన్న, విక్రం, వెంకన్న, విజయ్, అంజిబాబు పాల్గొన్నారు.

గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి

రామగిరి, జూలై 9: గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ భిక్షపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో 25 శాతం మంది విద్యార్థులకు ఉచితంగా సీట్లను అమలు చేయాలని, అలాగే అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యా బోధ న చేస్తున్న పాఠశాలలపై, అధిక ధరలకు పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు , జిల్లా కన్వీనర్ నారపాక అంజి పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి : బీజేపీ

మాడ్గులపల్లి, జూలై 9: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. రైతు భరోసా పథకం కింద నగదును వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పి.దశరథ, బొమ్మకంటి నర్సింహ, యాదయ్య, కృష్ణారెడ్డి, జాన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

రేపటి నుంచి కేవీలో రీజినల్ లెవల్ చెస్ పోటీలు

చెస్ పోటీల పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

రామగిరి, జూలై 9 : కేంద్రీయ విద్యాలయంలో(కేవీ) ఈనెల 11, 12న నిర్వహించే కేవీ రీజినల్ లెవెల్ చెస్ పోటీల పోస్టర్‌ను అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీ ఎస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ టోర్నమెంట్‌లో కేవీఎస్ హైదరాబాద్ రీజియన్ పరిధిలోని పాఠశాలల నుంచి 187 మంది విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. అండర్ – 14, 17, 19 విభాగాల్లో పోటీ ఉంటుందన్నారు. ఎంపికైన వారు నేషనల్‌కు ఎంపిక చేస్తామన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, రవికుమార్, ఉత్కర్ష పాల్గొన్నారు.

జడ్పీ మాజీ చైర్మన్ బండను కలిసిన నాయకులు


జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కలిసిన మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, తదితరులు

నార్కట్‌పల్లి,జూలై 9 : తాజా మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిని మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి మంగళవారం నల్లగొండలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట తాజా మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, పుల్లెంల ముత్తయ్య, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రజ్ఞాపురం రామకృష్ణ ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్ఎం వినతి

వినతి పత్రం అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

నల్లగొండ సిటీ, జూలై 9 : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్, ఐఎన్‌టీయూసీ స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ఎం రాజశేఖర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ స్టేట్ జనరల్ సెక్రటరీ మహ్మద్‌అలీ మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కరించాలని అన్నారు. దాంతో పాటు ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలని కోరారు. మహిళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం ఆర్ ఎంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీవీఎంలు మాధవి, శివశంకర్, యూనియన్ నాయకులు చంద్రయ్య, నర్సింహ,పాండు,శ్రీనివాస్, సైదులు,రమేశ్ ఉన్నారు.

శాలిగౌరారం ఎస్ఐగా సైదులు బాధ్యతల స్వీకరణ

ఎస్ఐ సైదులు

శాలిగౌరారం, జూలై 9 : శాలిగౌరారం ఎస్ఐగా సైదులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన వాస ప్రవీణ్‌కుమార్ పలు ఆరోపణలు రావడంతో వీఆర్ నల్లగొండకు అటాచ్ చేశారు. సైదులు దేవరకొండ పీఎస్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరామర్శ

మునుగోడు,జూలై 9: మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మదనబోయన పరమేశ్ తల్లి ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించినది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

శిక్షణ కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అడవిదేవులపల్లి, జూలై 9: ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13, 14, 15 తేదీల్లో నకిరేకల్ పట్టణంలో నిర్వహించే విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతుల పోస్టర్‌ను మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగాచేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా వ్యాప్తంగా 200 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరు కానున్నట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో స్వామినాయక్, రవి, సిపాయి, కల్యాణ్, గిరి, కావ్య, ప్రసన్న, కవిత, మురళీకృష్ణ పాల్గొన్నారు.

హోటళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ

హోటల్స్ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్ఐ రాంమూర్తి

కొండమల్లేపల్లి, జూలై 9 : కొండమల్లేపల్లిలో హోటల్స్, రెస్టారెంట్లు నిర్వహిస్తున్న యజమానులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ రాంమ్మూర్తి సూచించారు. మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం పట్టణంలోని హోటల్, రెస్టారెంట్ల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నిర్వాహకులు విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లలో మద్యం విక్రయాలు, సిటింగ్స్ నిర్వహించొద్దన్నారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హోటల్స్, రెస్టారెంట్స్ యజమానులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మిర్యాలగూడ, జూలై 9 : ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరికి మద్దతుగా మాట్లాడినందుకు వెళ్లిన వ్యక్తిపై దాడి చేయడంతో గాయపడి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన ముల్కలపల్లి సంతోష్, కుంచం విక్రమ్ ఇటీవల ఘర్షణ పడ్డారు. ఈ క్రమంలో సంతోష్‌కు మద్దతుగా గ్రామానికి చెందిన వస్కుల జనార్దన్ మాట్లాడాడు. ఈ క్రమంలో విక్రమ్ జనార్దన్‌పై కక్ష పెంచుకున్నాడు. ఈనెల 7న రాత్రి జనార్దన్ గ్రామంలోని కిరాణ షాపునకు వెళ్లగా పాత గొడవను దృష్టిలో ఉంచుకొని విక్రమ్ అతడి తల్లి ఎల్లమ్మ, తండ్రి శ్రీను, తమ్ముడు అజిత్ జనార్దన్‌పై దాడి చేశారు. దాంతో ఆయనకు తీవ్ర గాయాలు బంధువులు మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్ఐ తెలిపారు. మృతుడి సోదరుడు కొండల్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

రక్షణ గోడలు ధ్వంసం.. పొంచి ఉన్న ప్రమాదం

ప్రమాదంగా మారిన నారెగూడెం రోడ్డు

కట్టంగూర్, జూలై 9 : మండలంలోని నారెగూడెం గ్రామ శివారులోని శ్మశాన వాటిక వద్ద రహదారితో పాటు కల్వర్టు రక్షణ గోడ ధ్వంసం కావడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. రెండేండ్ల క్రితం భారీ వర్షాలకు రోడ్డుతో పాటు రెండు కల్వర్టు రక్షణ గోడలు వరద తాకిడికి కొట్టుకపోయాయి. దాంతో నాటి ప్రజాప్రతినిధులు రహదారిపై మట్టిపోసి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి కల్వర్టు నిర్మాణం చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ఆటోలు, ద్విచక్ర వాహనదారులు ఇదే రోడ్డు గుండా ఈదులూరు మీదుగా కట్టంగూర్‌కు ప్రయాణిస్తుంటారు. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే పక్కకు వెళ్లడానికి దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరిగి గాయాలయ్యాయి. కల్వర్టుల వద్ద రక్షణ గోడను ఏర్పాటు చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టడంతో పాటు కల్వర్టులకు రక్షణ గోడలు నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో కొంపల్లి వాసికి మొదటి ర్యాంక్


శ్రీను

తిరుమలగిరి(సాగర్), జూలై 9: ఇటీవల వెలువడిన జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన ఎన్నమల్ల శ్రీను మల్టీజోన్–2లో హిస్టరీ విభాగంలో మొదటి ర్యాంక్ సాధించాడు. డిగ్రీ గురుకుల డీఎల్‌లో సైతం శ్రీను ఎంపికయ్యాడు. ఉస్మానియా యూనివర్సిటీలో పీ హెచ్‌డీ పూర్తి చేశారు. శ్రీను నెట్‌లో 8 సార్లు , సెట్‌లో క్వాలిఫై అయ్యాడు.

రేషన్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, జూలై 9: పట్టణంలోని బంగారుగడ్డలో ఓ ఇంట్లో నిల్వ చేసిన 28 బస్తాల రేషన్ బియ్యాన్ని మంగళవారం పట్టుకున్నట్లు టూటౌన్ సీఐ నాగార్జున తెలిపారు. బంగారుగడ్డకు చెందిన షేక్ అమన్, మాదినేని 28బస్తాల (1,120 కిలోల)రేషన్ బియ్యాన్ని అమన్ ఇంట్లో నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొ న్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

షాబునగర్‌లో..

మిర్యాలగూడ : పట్టణంలోని షాబునగర్ లోని ఓ ఇంట్లో అక్రమం